# ప్రత్యుత్పత్తి

## జంతువుల్లో ప్రత్యుత్పత్తి

1. పురుష ప్రత్యుత్పత్తి అవయవాలను ఏమంటారు?

జ. ముష్కాలు

2. స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు?

జ. స్త్రీ బీజకోశాలు

3. ప్రత్యుత్పత్తి అవయవాలు ఉత్పత్తి చేసే కణాలను ఏమంటారు?

జ. సంయోగ బీజాలు

4. పురుష జీవి ఉత్పత్తిచేసే సంయోగబీజాలను ఏమంటారు?

జ. పురుష బీజ కణాలు లేదా శుక్ర కణాలు

5. స్త్రీ జీవి ఉత్పత్తి చేసే సంయోగ బీజాలు?

జ. అండాలు

6. స్వేచ్ఛగా ఈదుతూ, చలించే సంయోగ బీజాలు?

జ. శుక్రకణాలు

7. స్త్రీ, పురుష సంయోగ బీజాల కలయికను ఏమంటారు?

జ. ఫలదీకరణం

8. ఫలదీకరణం చెందిన అండాన్ని ఏమంటారు?

జ. సంయుక్త బీజం

9. శుక్రకణాలు, అండాల కలయిక జంతువు శరీరం బయట జరిగితే దాన్ని ఏమంటారు?

జ. బాహ్య ఫలదీకరణం

10. బాహ్యఫలదీకరణం జరిపే జంతువులు?

జ. చేప, కప్ప, వానపాము

11. శుక్రకణాలు, అండాల కలయిక జీవి శరీరం లోపల జరిగితే దాన్ని ఏమంటారు?

జ. అంతర ఫలదీకరణం

12. అంతర ఫలదీకరణం జరిపే జంతువులకు ఉదాహరణ?

జ. కీటకాలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు

13. స్త్రీ, పురుష జీవులు వేరుగా నిర్దిష్టంగా ఉండడాన్ని ఏమంటారు?

జ. లైంగిక ద్విరూపకత

14. లైంగిక ద్విరూపకత చూపే జంతువులు?

జ. ఏక లైంగిక జీవులు

15. స్త్రీ, పురుష జీవులను బాహ్యంగా గుర్తించడానికి ఉపయోగపడే లక్షణాలు?

జ. లైంగిక లక్షణాలు

16. స్త్రీ, పురుష ప్రత్యుత్పత్తి అవయవాలు రెండూ ఒకే జీవిలో ఉండడాన్ని ఏమంటారు?

జ. ఉభయ లైంగికత

17. ఉభయ లైంగికతను చూపే జీవులనేమంటారు?

జ. ఉభయ లైంగిక జీవులు

18. ఉభయ లైంగికతను చూపే జీవులు?

జ. కొన్ని ప్రోటోజోవన్లు, సీలెంట రేటులు, ప్లాటీ హెల్మింథిస్, నెమటోడ్, ఎనిలిడ్స్, మొలస్కా జీవులు

19. వానపాములో ఏ ప్రత్యుత్పత్తి అవయవాలు తొందరగా పరిణతి చెందుతాయి?

జ. ముష్కాలు

20. కప్పలో జరిగే ఫలదీకరణం?

జ. బాహ్య ఫలదీకరణం

21. పేరమీషియంలో లైంగిక ప్రత్యుత్పత్తి పద్ధతి?

జ. సంయుగ్మం

22. స్థూల కేంద్రకం ఆధీనంలో ఉండే చర్యలు?

జ. శారీరక చర్యలు

23. ప్రత్యుత్పత్తి చర్యలు ఏ కేంద్రకం ఆధీనంలో ఉంటాయి?

జ. సూక్ష్మ కేంద్రకం

24. సంయుగ్మం జరిపే పేరమేషియాలను ఏమంటారు?

జ. సంయుగ్మకాలు

25. పేరమేషియంలో సంయుగ్మంలో రెండు సంయుగ్మకాలలోని జీవ పదార్థం కలిసి ఓ వంతెనలా ఏర్పడుతుంది. దీన్నేమంటారు?

జ. జీవ పదార్థపు వంతెన

26. సూక్ష్మ కేంద్రకం క్షయకరణ విభజన ద్వారా ఎన్ని పిల్ల కేంద్రకాలను ఏర్పరుస్తుంది?

జ. 4 ఏక స్థితిక పిల్ల కేంద్రకాలు

27. ఓ సూక్ష్మ కేంద్రకం సమ విభజన చెందగా ఏర్పడిన రెండు కేంద్రకాల్లో చిన్న కేంద్రకం?

జ. పురుష ప్రాక్కేంద్రకం లేదా ప్రవాస కేంద్రకం

28. సూక్ష్మ కేంద్రకం విభజన చెందగా ఏర్పడిన కేంద్రకాల్లో పెద్ద కేంద్రకం?

జ. స్త్రీ ప్రాక్కేంద్రకం లేదా స్థిర ప్రాక్కేంద్రకం

29. స్త్రీ ప్రాక్కేంద్రకం, పురుష ప్రాక్కేంద్రంతో కలవగా ఏర్పడిన కేంద్రకాన్ని ఏమంటారు?

జ. సంయుగ్మ కేంద్రకం

30. సంయుగ్మ కేంద్రకాలు ఏర్పడిన తర్వాత విడిపోయిన సంయుగ్మకాలను ఏమంటారు?

జ. వియుగ్మకాలు

31. ఓ సంయోగం ఉత్పత్తి చేసే పిల్ల జీవుల సంఖ్య?

జ. 4

32. ద్విధావిచ్ఛిత్తి వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి సంపాదించడానికి పేరమేషియం జరిపే చర్య?

జ. సంయోగం

33. వానపాములో ఏ ఖండితాల్లో ముష్కాలుంటాయి?

జ. 11, 12 ఖండితాలు

34. శుక్ర మాతృకణాలు వేటిలో శుక్ర కణాలుగా పరిణతి చెందుతాయి?

జ. శుక్రాశయాల్లో

35. శుక్ర కణాలు ఏ నాళం ద్వారా బయటకు తెరచుకుంటాయి?

జ. శుక్రవాహిక

36. వానపాములో ఏ ఖండితంలో స్త్రీ బీజ కోశాలుంటాయి?

జ. 13వ ఖండితం

37. సంపర్కం జరిగిన తర్వాత, శుక్ర కణాలు నిలువ ఉండే ప్రదేశం?

జ. శుక్రగ్రాహిక

38. వానములో క్లైటెల్లమ్ ఉండే ఖండితాలు?

జ. 14 నుంచి 17

39. వానపాములో ఫలదీకరణం ఎక్కడ జరుగుతుంది?

జ. గుడ్ల కోశం

40. వానపాములో గుడ్లతిత్తిని ఏర్పాటు చేసేది?

జ. క్లైటెల్లమ్

41. మగ ఈగలోని ముష్కాల సంఖ్య?

జ. 1 జత

42. ఈగలో రెండు శుక్ర వాహికలు కలిసి దేనిగా ఏర్పడుతాయి?

జ. స్ఖలన నాళం

43. ఆడ ఈగ ఉదరంలో స్త్రీ బీజ కోశాల సంఖ్య?

జ. 1 జత

44. ఈగలో ఫలదీకరణం ఎక్కడ జరుగుతుంది?

జ. అండ శాఖిక

45. ఈగలో జరిగే ఫలదీకరణం?

జ. అంతర ఫలదీకరణం

46. కప్పలో సంపర్కంలో తోడ్పడేవి?

జ. ఆంప్లిక్సరి మెత్తలు

47. కప్ప ముష్కం లోపల చుట్టలుగా ఉన్న నాళికలనేమంటారు?

జ. శుక్రోత్పాదక నాళికలు

48. శుక్రకణం అండంలోకి చొచ్చుకుని పోవడానికి సహాయపడే భాగం?

జ. ఏక్రోసోమ్

49. శుక్రకణాల సమూహాన్ని ఏమంటారు?

జ. మిల్ట్ (Milt)

50. కప్ప స్త్రీ బీజకోశం లోపల ఉండే గదులను ఏమంటారు?

జ. పుటికలు

51. ప్రతి స్త్రీ బీజ కోశంలో ఉండే శైలికాయ గరాటు లాంటి నిర్మాణాన్ని ఏమంటారు?

జ. కుల్యాముఖం

52. స్త్రీ జీవిలో అండాలు సమూహంగా ఏర్పడడాన్ని ఏమంటారు?

జ. స్పాన్ (Spawn)

53. కప్ప అండంలో పై భాగాన్ని ఏమంటారు?

జ. జాంతవ ధృవం

54. కప్ప అండంలో వర్ణక పదార్థంతో నల్లగా ఉండే భాగాన్ని ఏమంటారు?

జ. జాంతవ ధృవం

55. కప్ప అండంలో పీతకం ఎక్కడ నిలువ ఉంటుంది?

జ. బృహత్ఖండ ధృవం

56. కప్ప అండం కింది భాగంలో తెల్లగా ఉండే భాగాన్ని ఏమంటారు?

జ. బృహత్ఖండ ధృవం

57. కప్ప సంతానోత్పత్తి కాలం?

జ. June to September

# మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థ

1. మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలో భాగాలు?

జ. 1 జత ముష్కాలు, అనుబంధ గ్రంధులు, నాళాల వ్యవస్థ

2. ముష్కాల నుంచి స్రవించే హార్మోన్?

జ. టెస్టోస్టిరాన్

3. ప్రతి ముష్కంలో అనేక లంబికలుంటాయి. ప్రతి లంబికలో ఉండే అనేక నాళికలు?

జ. శుక్రోత్పాదక నాళికలు

4. శుక్రోత్పాదక నాళికల లోపలి తలాన్ని ఆవరించి ఉన్న కణజాలాన్ని ఏమంటారు?

జ. జననోపకళ

5. శుక్రకణాలు తాత్కాలికంగా ఎక్కడ నిలువ ఉంటాయి?

జ. ఎపిడిడమస్

6. శుక్రకణాలు ఎపిడిడమస్ నుంచి శుక్రనాళంలోకి ప్రవేశించి అక్కడ నుంచి బయటకు ఎలా వెళ్తాయి?

జ. ప్రశేకం ద్వారా

7. మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలో అనుబంధ గ్రంధులు?

జ. 1 పౌరుష గ్రంధి, రెండు శుక్రాశయాలు, రెండు కౌపర్ గ్రంధులు

8. అనుబంధ గ్రంధులు విడుదల చేసే స్రావం?

జ. శుక్రం (Semen)

9. శుక్ర కణాలకు కావాల్సిన పోషక పదార్థాలను అందజేసి వాటిని సజీవంగా ఉంచేది?

జ. శుక్రం

10. శుక్రకణం తల భాగంలో ఉండే నిర్మాణాన్ని ఏమంటారు?

జ. ఏక్రోసోమ్

11. ఫలదీకరణంలో తోడ్పడే శుక్ర కణభాగం?

జ. ఎక్రోసోమ్

SAKSHI

12. శుక్ర కణాలు స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఎంత కాలం సజీవంగా ఉంటాయి?

జ. 24 నుంచి 72 గంటలు

13. పురుషుల్లో శుక్ర కణాల ఉత్పత్తి ప్రారంభమయ్యే వయస్సు?

జ. 14 నుంచి 15 సంవత్సరాలు

14. శుక్ర కణాల ఉత్పత్తిని ప్రోత్సహించే హార్మోన్‌లు?

జ. టెస్టోస్టిరాన్, ఫాలికిల్ స్టిములేటింగ్ హార్మోన్, లూటినైజింగ్ హార్మోన్

15. శుక్రోత్పాదక నాళికల పని?

జ. శుక్ర కణాల ఉత్పత్తి

16. ప్రతి స్త్రీ బీజకోశంలో ఉండే అనేక సంచుల్లాంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. గ్రాఫియన్ పుటికలు

17. అండాన్ని ఏర్పరచే కణం?

జ. ప్రాథమిక అండమాతృ కణం

18. పుటిక నుంచి విడుదలైన అండం దేనిలోకి ప్రవేశిస్తుంది?

జ. ఫాలోపియన్ నాళం

19. పగిలిన పుటికను ఏమంటారు?

జ. కార్పస్ లూటియం

20. కార్పస్ లూటియం నుంచి విడుదలయ్యే హార్మోనులు?

జ. ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్

21. మానవుడిలో ఫలదీకరణ ఎక్కడ జరుగుతుంది?

జ. ఫెలోపియన్ నాళం

22. గ్రాఫియన్ పుటిక నుంచి అండం విడుదలవడాన్ని ఏమంటారు?

జ. అండోత్సర్గం

23. స్త్రీలలో అండాల ఉత్పత్తి ఎన్ని రోజులకోసారి జరుగుతుంది?

జ. 28 నుంచి 30 రోజులు

24. స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో జరిగే మార్పుల చక్రాన్ని ఏమంటారు?

జ. రుతు చక్రం

25. స్త్రీలలో ప్రతి రుతు చక్రంలో విడుదలయ్యే అండాల సంఖ్య?

జ. 1

26. రుతు చక్రంలోని దశలు?

జ. 1) ప్రొలిఫెరెటివ్ దశ 2) సెక్రటరీ దశ

27. ప్రొలిఫెరేటివ్ దశలో అండం సాధారణంగా ఏ రోజు విడుదలవుతుంది?

జ. 14వ రోజు

28. పగిలిన పుటిక కార్పస్ లూటియంగా మారే దశ?

జ. సెక్రటరీ దశ

29. ఫలదీకరణం వల్ల ఏర్పడిన కణాన్ని ఏమంటారు?

జ. పిండం

30. బ్లాస్టోసిస్ట్‌లో ఉండే కణాలను ఏమంటారు?

జ. బ్లాస్టోమియర్స్

31. బ్లాస్టోసిస్ట్ మధ్యలో ఉండే కుహరాన్ని ఏమంటారు?

జ. బ్లాస్టోసీల్

32. బ్లాస్టోసిస్ట్ గర్భాశయ కుడ్యానికి అంటుపెట్టుకుని స్థిరపడడాన్ని ఏమంటారు?

జ. పిండ ప్రతిస్థాపన

33. ఉల్బం, పిండానికి మధ్య ఉండే ప్రదేశం ఏ ద్రవంతో నిండి ఉంటుంది?

జ. ఉల్బక ద్రవం

34. పిండం చుట్టు ఏర్పడే కోశం వంటి నిర్మాణాన్ని ఏమంటారు?

జ. ఉల్బం

35. పిండం లైంగికత్వం ఎప్పుడు నిర్ధారితమవుతుంది?

జ. ఆరవ వారం

36. పిండం, తల్లి నుంచి కణాలు కలిసి ఏర్పడిన కణజాలాన్ని ఏమంటారు?

జ. జరాయువు

37. గర్భదారణ జరిగిన మూడో నెల పిండాన్ని ఏమంటారు?

జ. భ్రూణం

38. మానవుని గర్భావధి కాలం?

జ. 40 వారాలు లేదా 9 నెలలు

39. తల్లి గర్భాశయ కుడ్యానికి, భ్రూణాన్ని కలిపే నిర్మాణం?

జ. నాభి రజ్జువు

40. పుటిక పగలడం, తర్వాత అది కార్పస్ లూటియంగా మారడాన్ని ప్రోత్సహించే హార్మోన్?

జ. లూటినైజింగ్ హార్మోను

41. గర్భధారణలో ఎన్నో వారానికి జరాయువు ఏర్పడుతుంది?

జ. 12 వ వారానికి

42. పిండానికి పోషక పదార్థాలను అందజేసే పొర?

జ. పరాయువు

SAKSHI